4/12/26, 5:49 PM IMG_3807.jpg

సాహిత్యవీధి

దాశరథి కవితా వ్యక్తిత్వం-2

మాదిరాజు రంగారావు

'చిమ్మ చీకటిలో తూర్పు సెమ్మెమీద
దివ్వె ఒక్కటి వెలిగించి దువ్వె నావు
వెలుతురుల బాట! ఆకాశ వీధిలోన
ఎవరవయ్యా! ప్రగాఢ సౌహిత్యమూర్తి'

నీ వెరుగవె! శ్రీరాముడ!
నేను మానవుడనె లెమ్ము!
నిద్రాణాంధ్ర ధరాస్థలి
నేడు మేలుకొల్పగలను'

ఇది ఆంధ్రప్రదేశ్ అవతరణకు పూర్వం చీకట్లను చూసిన పటా చిత్రణం. శ్రీ పొట్టి శ్రీరాముల ఆత్మాహుతి నుండి అవతరించింది ఆంధ్రరాష్ట్రం. నిద్రాణమైన తెలుగు భూమిని స్వరాష్ట్రం కోసం మేలుకొల్పేందుకు దీక్ష పూనినాడు గాంధీజీ శిష్యుడు. ఆయన విసరిన ఆయుధం అహింసాయుతమైంది. శాంతి లక్ష్యం కలిగింది. సువిశాల దృక్పథం గల మహాకవి సామాజిక స్పందనలో ఎప్పటికీ ఒకే ఒక పరిమితమైన వలయంలో నిలిచిపోరు. అనేకమైన చారిత్రక కారణాల వల్ల ఒక నిర్దిష్టమైన లక్ష్యంతో పరిమితుల్ని స్వీకరించవచ్చు. ఇది అనివార్యం. గమ్యం చేరాక ఆ సీమల్ని, వాటి విస్తృతమైన ప్రయోజనంపై దృష్టితో స్పందిస్తారు. ఆలోచన చేస్తారు. ఇది నిరంతరం జరిగే మానవ చరిత్ర పోనుపోను వం యాల్ని అతిక్రమిస్తూ మానవరా[illegible]ధంతో విశ్వాంతరాల్ని స్పృశించడమూ కద్దు. ఇది మహాకవి ఉదార చరితకు నిదర్శనం.

దాశరథి కవితా వ్యక్తిత్వంలోను ఈ దశల్ని స్పష్టంగా గుర్తించవచ్చు. ప్రస్తుతానికి వస్తే మొదటి దశ హైదరాబాదు రాష్ట్ర విమోచనం-అందునా తెలంగాణా స్వాతంత్ర్యానికి చెందింది. రెండోది తెలుగు వాళ్ళను ఏకం చేసే విశాలాంధ్రోదయాన్ని ఆకాంక్షించింది. మొదటి దానిలో ఈయన క్రియాత్మకమైన వ్యక్తిత్వం స్వయంగా ఉద్యమించింది. రెండో దానిలో ఈయన భావాత్మకమైన వ్యక్తిత్వం సౌందర్యంతో ఉత్క్రమించింది. ఈ రెండూ ఒక దాని రూపంతో మరొకటి చారిత్రకంగా పరిణామ గతుల్ని పొందాయి. ఈనాటి స్వతంత్ర భారత స్వరూపానికి ఒకా కృతి వివిధ దశల్లో ఒక్కొక్క విధమైన పాత్ర నిర్వ

కాకతీయ యూనివర్సిటీ విద్యారణ్యపురి, వరంగల్—506 009.

https://drive.google.com/drive/folders/10-u-4my8SpII4BZZPH_XeG6VqZOothrp 1/1

ఉండాయి. చారిత్రకంగా చూస్తే మొదటిది వివిధ స్వతంత్ర సంస్థానాల విలీనంతో స్వతంత్ర భారతం పరిపూర్ణ స్వరూపానికి దోహదం చేసింది. రెండోది భాషా రాష్ట్రాల ప్రాతిపదికపై భారత దేశం అభ్యుదయానికీ ప్రజాస్వామ్య సుస్థిరతకీ హేతువైంది. పద్య 'భాషా రాష్ట్ర మన్న వాంఛిత మును సాధించి మా తెల్గువా రాష్ట్ర మాని కబుర్లు గా ! జవహర్లాలు కవ్వించినన్ రోషం బందక స్వామి చి గెలిచెన్ లోకంబు హర్షింప ప్రత్యూషం బిన్న దినాంకమై నది స్వరాష్ట్రోద్యానభాగంబునన్'

తెలంగాణా విముక్తమయ్యాక ఆంధ్రావతరణం తరువాత మహాంధ్రోదయం ఒక స్వప్నం. లక్ష్యమైంది మూడుకోట్ల (అప్పటి జనసంఖ్య) తెలుగు ప్రజల్ని సమీకృతం చేసి మహాంధ్రంకోసం ఉపక్రమించడం జరిగింది. ఉభయ ప్రాంతాల ప్రజల్ని ఉద్బోధించి సౌమనస్యాన్ని సాధించేందుకూ సోదరభావాన్ని నెలకొల్పేందుకూ ఈ దశలో ప్రజాభిప్రాయాన్ని మలిచేందుకు ఈకవి ఉద్యమించారు.

'కోటి కంఠాలతో తెలుంగులు సతమ్ము
ఆంధ్ర రాష్ట్రావతరణ శుభావసరము
గోరుచున్నారు. కలిసి పోగోరుచుండు
రగ్గణం తోడి వీలైనయంత వడిగ'

తెలుగు భాష–సంస్కృతికి చెందిన విశాలమైన దృష్టితో ఆంధ్ర మహాప్రజ సమైక్యంగా వర్ధిల్లే ఏకైక రాష్ట్రాన్ని వాంఛించే సంకల్పం వాస్తవమైంది. దీని వెనుక ఉన్న చారిత్రక నేపథ్యం గురించి స్థూలమైన ప్రస్తావన ఈ సందర్భంలో అవసరము.

2

ఆంధ్రులు తమ ప్రత్యేకతను నిలుపుకునేందుకు తమ భాషనూ సంస్కృతినీ వికసింప చేసుకునేందుకు ఇరవయ్యో శతాబ్దం ఆరంభం నుండి (1910) అనేక సంస్థలు స్థాపితమైనాయి. ఉద్యమాలు వెలిశాయి. కందుకూరి, రాయప్రోలు, విశ్వనాథ, కొడాలి, పానుగంటి మొదలైన మహా కవులెందరో భారతదేశంతో పాటు ఆంధ్ర జాతి ఔన్నత్యాన్ని కీర్తించారు. ప్రజల్లో ఆంధ్రాభిమానం వికసితమైంది. సమాజాభివృద్ధికై అనేక రంగాల్లో కృషి మొదలైంది. ఆంధ్ర జాతీయ కళాశాల, విజ్ఞాన చంద్రికా గ్రంథమండలితో పాటు వివిధ గ్రంథాలయాలూ నెలకొన్నాయి. ఆంధ్ర పత్రిక మొదలుగా తెలుగు పత్రికారంగం ఆవిర్భవించింది. ఆంధ్రుల చరిత్రకూ సంస్కృతికీ సమగ్ర రేఖలు దిద్దే ప్రయత్నం జరిగింది. సాహిత్యాన్నీ సంస్కృతినీ సమాజావసరాల కనుగుణంగా, సంస్కరణ దృక్పథంతో పరివర్తన గుణాలతో పునర్నవీకృతం చేసే ఉద్యమం విస్తరించింది. ఇదంతా చివరకు ప్రత్యేకాంధ్ర రాష్ట్ర వాంఛ ఫలితంగా ప్రవర్తిల్లింది. అయితే ఆంధ్రరాష్ట్రానికి చెందిన అగ్రనాయకులు కొండా వెంకటప్పయ్య, బులుసు సాంబమూర్తి, టంగుటూరి ప్రకాశం, అయ్యదేవర కాళేశ్వర రావు, కాశీనాథుని నాగేశ్వర రావు మొదలైన పెద్దలంతా 'ముందు దేశస్వాతంత్ర్యం ఆ తరువాత ఆంధ్రరాష్ట్రం' అన్న అభిప్రాయానికే ప్రాముఖ్యం ఇవ్వడం జరిగింది. కేంద్ర నాయకులు దీన్ని బలపరచారు

తెలుగు మాట్లాడే ప్రజలు నివసించే ప్రాంతాలన్నీ ముక్కలుగా చెదరిపోయాయి. అనేకమైన చారిత్రక కారణాలవల్ల వేరు వేరు అస్తిత్వాల్ని సంతరించుకున్నాయి. వేరు వేరు ప్రభుత్వాల పాలనలోకి వచ్చాయి. ఇది ఒక విధంగా ప్రాదేశిక భాషా సంస్కృతికి చెందిన ఏకత్వాన్ని కుంఠితం చేసింది. తీవ్రమైన అసమానతల్ని సృష్టించింది.

4/12/26, 5:50 PM IMG_3809.jpg

అయితే ఒక విధంగా కొన్ని కొన్ని ప్రత్యేకతలతో భారత దేశం సమగ్ర రూపానికీ ఏకత్వానికి దారి తీసిందని తృప్తి పడే అవకాశమూ లేక పోలేదు కోస్తా ప్రాంతం. రాయలసీమ నేరుగా బ్రిటిష్ పాలనలోకి వచ్చాయి. అక్కడి పాలనా భాష ఇంగ్లీషు. రాజధాని మద్రాస్. ఆ నగరం తమిళం తెలుగు భాషా సంస్కృతులకు నిలయమైంది. ప్రభుత్వ యంత్రాంగంతో పాటు పత్రికలు పరిశ్రమలు మొదలగు ఎన్నో సంస్థలతో ఈ నగరం తమిళులతో పాటు తెలుగు వారికీ ప్రతిష్టాకరమైందిగా పరిణమించింది. హైదరాబాదు రాష్ట్రం తెలుగు కన్నడం మరాఠీ ప్రాంతాలతో ఏర్పడింది. నిజాం పాలనా భాష ఉర్దూ! ఇట్లా చెదరిన భాషా ప్రాంతాలన్నీ కలిపి భాషా ప్రాతిపదికపై రాష్ట్ర నిర్మాణం అవశ్యకత గురించి ఆలోచన ప్రబలింది. భారతదేశం స్వాతంత్ర్యం పొందే వరకు అందుకు వేచి ఉండవలసి వచ్చింది.

భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందాక మూడు నెలల తరువాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 1947 నవంబరు 27 వ తేదీన భాషా రాష్ట్ర నిర్మాణం గురించి విధాన ప్రకటన చేయడం జరిగింది. 1950 జనవరి 26 న భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చింది. ప్రజల భాషలో ప్రభుత్వ కార్యకలాపాలు జరిపే అవసరం గుర్తింపబడింది. అప్పుడే ప్రజాస్వామ్యం సఫలమౌతుందన్న అభిప్రాయానికి బలం చేకూరింది. ఎన్నికలు వచ్చాయి. ప్రజల అభిమతానికి ప్రాముఖ్యం వచ్చింది, 1952 అగస్టు 15 వ తేదీన స్వామి సీతారాం నిరవధిక నిరాహార దీక్ష 38 రోజుల తరువాత విరమింపబడింది.

ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని సాధించే ప్రయత్నంలో 1952 అక్టోబర్ 19 న తేదీన మద్రాస్ మహనీయులు బులుసు సాంబమూర్తి ఏర్పాటు చేసిన యజ్ఞశాలలో గాంధీజీ శిష్యులు పొట్టి శ్రీరాములు అమరణ నిరాహార దీక్ష మొదలైంది. 'నాకే పార్టీ లేదు– ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం ఒక్కటే నా లక్ష్యం' అని ప్రకటించడం జరిగింది. తెలుగు ప్రజలందరు ఆయనలో తమ ఆదర్శాన్ని దర్శించారు. 1852 డిసెంబరు 14 వ అర్ధరాత్రి ఆయన తుదిశ్వాస విడిచారు శాంతియోధుని ఆత్మార్పణం ప్రజలలో అశాంతిని రగిల్చింది ఆంధ్ర రాష్ట్రం సాధన కోసం ప్రజలలో ఉద్యమం ఉజ్జ్వలితమైంది.

'వెలుతురు బాకు రాత్రికి విచ్చిన చీకటిని
కాలరాత్రి
గుండెల జిలుజిల్లుకన్ రుధిర నిర్ఝరి పారె
దిగంగనాముఖ
మ్ముల నవ కుంకుమ ప్రభలు మొల్చెను
తామర మొగ్గలట్లు త
ల్పులు తెరువుండు రండు పిలువుండు
తయిందిన వారి నెల్లరన్'

అర్ధరాత్రి చీకటిలో రువ్విన వెలుగు చకితచకితంగా ప్రజల్ని మేల్కొల్పింది అది శాంతి సమరం! అహింసయే ఆయుధం అయినా ఇంకా మేల్కొనని వారూ ఉన్నారు! వారికై ఈ ప్రబోధం! ఆ వెలుగు తెలుగుగా దర్శనమైంది. ఆనాటి ఉషస్సు పొట్టిశ్రీరాములు ఆత్మాహుతితో పవిత్రమై ఉదయించింది

1952 డిసెంబరు 19వ తేదీన నెహ్రూ మద్రాస్‌నగరం మినహా ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు సంసిద్ధతను ప్రకటించారు. 1953 అక్టోబర్

https://drive.google.com/drive/folders/10-u-4my8SpII4BZZPH_XeG6VqZOothrp 1/1

4/12/26, 5:50 PM IMG_3810.jpg

ఒకటో తేదీన నిర్వివాద ప్రాంతాలలో ఆంధ్రరాష్ట్రం కర్నూల్ రాజధానిగా ఏర్పడింది ఆంధ్రుల చిర స్వప్నం వాస్తవమై రూపొందింది. తెలుగు వ్యక్తి భారతదేశంలో భాషారాష్ట్రాల నిర్మాణానికి హేతుభూతుడైనాడు. తెలుగువారు కార్యకుశలురన్న యథార్థాన్ని చాటిచెప్పిన సంతోష సమయమది! ఆనాటి ప్రత్యూష భారతదేశచరిత్రలో నవదశకు నాంది పలికింది.

''తలలు వాలిచియున్న నా తెలుగు జనము
ఉన్నతోన్నత పర్వతాలో యనంగ''

విజయ గర్వంతో ఆంధ్రుల వ్యక్తిత్వం నలుగురినీ ఆకర్షించింది. మామిడి పాటినట్లు, మధుమాసము హాసము చేసినట్లు శ్రీరాముని ప్రాణదానమున రాగిలె తెల్గుల ఇంటిలోన ఆరామము పూలతో ఫలభరమ్ముల వంగిన భూజరాజిలో ప్రేమముతో మృదు ప్రణయ రేఖలతో అనురాగకాంతితో'' అశాంతి అణగింది. ఆసహనం అంతరించింది. వసంతం విలసిల్లింది. ఆనందం అనురాగం ఆర్ద్రతతో తెలుగుదేశం పల్లవించింది రసస్వీన్నమైంది. స్వరాష్ట్రోద్యమం మొదటినుండీ స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా పర్యవసితం కావడంచేత దేశభక్తిని శంకించే అవసరమే కలుగలేదు. పైగా భాషారాష్ట్ర నిర్మాణం భారతదేశ సమగ్ర వికాసానికి జీవరూపమైందిగాను భావితమైంది.

'కోటి కంఠాంతో తెలుంగులు నతమ్ము
ఆంధ్ర రాష్ట్రావతరణ శుభావసరమున
కోరుచున్నారు. కలిసి పోగోరుచుండు
దగ్గజులతోడ వీలైన యంత వరకు'

ఆంధ్రరాష్ట్రంతో తెలంగాణా ప్రాంతాలను కలిసి సువిశాలమైన రాష్ట్రంకోసం ఆరాటం ముమ్మరమైంది.

శ్రీ మాడపాటి హనుమంతరావు పిలుపు మేరకు 1954 జూన్ 13, 14 తేదీలలో విశాలాంధ్ర సదస్సు జరిగింది. ఒకవైపు నుండి హైదరాబాదు రాష్ట్ర ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావు మరోవైపు నుండి ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి బెజవాడ గోపాలరెడ్డి ఇరువురూ తమ ప్రజల అభిప్రాయానికి ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణా ఆంధ్ర ప్రాంతాల విలీనానికి సుముఖమైన వాతావరణాన్ని నెలకొల్పే ప్రయత్నం జరిగింది. తెలంగాణా ప్రజల్లో భయమూ వ్యక్తం కాకపోలేదు. అభయాలూ ఇవ్వబడినాయి. ఒప్పందాలు జరిగాయి. రాజకీయ రంగం మహాంధ్రావతరణానికి సిద్ధమైంది.

తెలంగాణా స్వాతంత్ర్యానికి ఉద్యమించిన మహాకవి విస్తృతమైన ప్రయోజనంతో తెలుగు ప్రాంతాలన్ని కలిపి ఒకే రాష్ట్రంగా నిర్మించే అభిప్రాయాన్ని సహేతుకంగా బలపరచడం జరిగింది.

'మూడు కోటుల ఒక్కటే ముడి బిగించి
కలిపివేయుము నా తెలంగాణ తల్లి!

అన్నారు కవి.

కవి ఇరు ప్రాంతాల్లో పర్యటించారు. సుహృద్భావాన్ని పెంపొందించారు. 1956 ఆగస్టు 10వ తేదీన ఆంధ్రప్రదేశ్ అవతరణకు 7వ రాజ్యాంగం సవరణ బిల్లు లోక్‌సభలో ప్రవేశపెట్టబడింది.

'నాకు కావలె మహాంధ్రోర్వర!
రండి అన్నల్లార! తూరుపు
దారి కెదురుగ ద్వార బంధము
మనిషి మనిషి మనస్సు దారుల
దాగ బంధము రాగబంధము'

https://drive.google.com/drive/folders/10-u-4my8SpIl4BZZPH_XeG6VqZOothrp 1/1

4/12/26, 5:51 PM IMG_3811.jpg

1956 నవంబర్ ఒకటో తేదీన హైదరాబాదు రాజధానిగా ఆంధ్రప్రదేశ్ అవతరించింది.

మల్లంపల్లి సోమశేఖరశర్మగారు 'మహాంధ్రోదయం' కావ్యానికి పీఠికలో 'విశాలాంధ్రకంటె మహాంధ్ర పదమే నాకు వలెనే దాశరథికిని రుచించినది. మహాంధ్ర పదమే పరిగ్రాహ్యమేమో'; అన్న అభిప్రాయం గమనింపదగింది. ఈ సందర్భంలో మహాకవి సందేశం ఈ నాటికీ వర్తిస్తున్నది.

'కృషికుల్ కార్మికులెల్ల రౌక్ర్య-దీగ సంగీత
మ్ములంబాడుదు
నిష్కషితాంతః కరణమ్ములన్ తెలుగు భూమిం
గూర్చి ఆనందపుం
చషకమ్మెత్తుడు; స్వీయ రాష్ట్ర జనతా
సౌఖ్యార్థమై త్రావుడీ';
విషతుల్యంబగు భేద భావముల పృథ్విని
మాని పోనిందహో;

స్వరాష్ట్రం నుండి సమస్త పృథ్వీతలం పైన భేదాలు మానిపోయి శాంతిని కోరే ఉదాత్త తత్త్వం సర్వ జనప్రియమైంది. సమాజానికి కల్యాణ కరమైంది.

కాకతీయుల కాలంలో ఒకే రాష్ట్రంగా స్థిరపడిన ఆంధ్ర భూభాగాలు అనేకమైన చారిత్రక కారణాలవల్ల విడిపోయారు. మళ్ళీ ఈనాడు 1956 నవంబర్ ఒకటో తేదీన ఆంధ్రప్రదేశ్ అవతరణంతో సమైక్యరూపాన్ని ధరించారు. దాశరథి కవిత్వం ఈ ఉద్యమ రూపాన్ని ప్రతిబింబించే ఆదర్శ శిఖరం.

ఈనాడు మహాంధ్రోదయమైనది
కోట్లాది ప్రజలు
తెలుగుల తల్లి పాదాలకు — —
వెలుగుల పారణ విడిచి !
తెలుగు: తెలుగు వెలుగు వెలుగు !
తెలుగు వెలుగు వెలుగు తెలుగు !
వెలుగు వెలుగు అంతటా వెలుగు !

ఆనందంతో కవితాగానంచేసి దాశరథి పారవశ్యం చెందాడు. దాశరథీ! నీకు జోహారు.

https://drive.google.com/drive/folders/10-u-4my8SpII4BZZPH_XeG6VqZOothrp 1/1